# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 102 | పేజీలు : 08 | ఆదివారం | 19-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది

- సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది: కేటీఆర్
- కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ
- కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం
- కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ



2

## రేవంత్ సభను విజయవంతం చేయాలి

- సోమవారం కాటారంలో సీఎం రేవంత్ కార్యక్రమం
- మంథని క్యాంప్ కార్యాలయంలో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం
- కార్యక్రమంలో పాల్గొననున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల

2



## తెలంగాణను తేజస్వీ అవమానించారు



2


- ఉద్యమం చేసిన సాధించిన తెలంగాణను తేజస్వీ అవమానించారు: పొన్నం ప్రభాకర్
- తేజస్వీ మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు నోరు మెదపలేదని విమర్శ
- తేజస్వీ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్
- మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే కాంగ్రెస్ మద్దతిస్తుందని వ్యాఖ్య



2

## ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం

- మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ప్రియాంక ఆసక్తికర వ్యాఖ్యలు
- ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన పెద్ద విజయమని వ్యాఖ్య
- ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయన్న ప్రియాంక



## రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

2

- ప్రతిపక్షాలు ఓడించింది బీజేపీ దురుద్దేశాలనే...
- మహిళా రిజర్వేషన్ల బిల్లు రేపే తెచ్చినా మద్దతు ఇస్తాం...
- ప్రొరేటా పద్ధతి డీలిమిటేషన్‌తో రాష్ట్రాల మధ్య అంతరం..
- బిల్లుల విషయంలో బీజేపీ, మోదీకి నిజాయితీ లేదు...
- నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశాలు, చర్చలు జరపాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్,ఢిల్లీ**


మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని... అన్ని వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోంది. అందుకే లిచార్ సౌ పార్‌లి (400 సీట్లకు మించి) నినాదంతో 2024 ఎన్నికలకు వెళ్లారు.. ఆ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగ మార్పుతో పాటు, రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ భావించింది. ప్రజలు జాగృతమై 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారు. రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయాలంటే బీజేపీకి 2/3 వంతుల మెజారిటీ కావాలి. ఇప్పుడు మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు బిల్లుల ముసుగులో రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ మరోసారి చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర విపక్షాలు కలిసి ఓడించాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లులు వీగిపోవడం కేవలం కేంద్రంలోని అధికార పార్టీ ఓటమే కాదు బీజేపి చిత్తశుద్ధి కూడా అని, ప్రధానమంత్రి

## దక్షిణాదికి విపక్షాల చారిత్రక ద్రోహం..

**రక్షణ కవచం లాంటి బిల్లును చంపేశారు: బండి సంజయ్**

- దక్షిణాది ప్రయోజనాలను కాపాడే బిల్లును విపక్షాలు అడ్డుకున్నాయన్న బండి సంజయ్
- దక్షిణాది గౌరవం పేరుతో డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- రాజకీయ స్వార్థం కోసం చారిత్రక సంస్కరణను అడ్డుకున్నారని మండిపాటు

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... కాంగ్రెస్, ఇండియా కూటమిపై నిప్పులు చెరిగారు. బయట 'దక్షిణాది గౌరవం' అంటూ డ్రామాలు ఆడే విపక్షాలు, పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత గొంతు నొక్కేలా

## విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి


**మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ**

- బిల్లుకు మద్దతివ్వకుండా విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయన్న మోదీ
- విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయమని వ్యాఖ్య
- బిల్లుకు వ్యతిరేకంగా ఉండటమే కాకుండా సాకులు వెతుకుతున్నారన్న మోదీ

2

**హైదరాబాద్ పల్స్,డెస్క్**

లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి స్పందించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన విపక్షాలు జీవితాంతం చింతిస్తాయని అన్నారు......2



## హర్మూజ్ మళ్లీ మూసివేత

**ఇరాన్ సంచలన నిర్ణయం**



2

- హర్మూజ్ జలసంధిపై మళ్లీ కఠిన నియంత్రణ విధించిన ఇరాన్
- తెరిచిన రెండు రోజులకే ఆ మార్గాన్ని తిరిగి మూసివేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా నేవీ దిగ్బంధనం కొనసాగించడమే కారణమని ఆరోపణ
- తాజా పరిణామాలతో మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు
- ప్రపంచ ఆయిల్ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం

## సీఎం రేవంత్‌ను బద్నాం చేసేందుకు యత్నం..

హరీశ్‌పై ఎంపీ కిరణ్ ఫైర్ 2

## బయటకు వస్తే పులి సంగతి చెబుతాం..

కేసీఆర్‌పై మహేశ్ గౌడ్ సెటైర్లు 2

# గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది

మొదటి పేజీ తరువాయి

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీలల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు.అలాగే జగిత్యాల వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తుకు రాలేదు కానీ, ఇప్పుడు కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్విస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల నుంచి ఎవరూ రాకుండా తవ్విస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో బహిరంగ సభలు జరిగాయని, ఇప్పుడు కూడా విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హైట్ మాత్రమే చిన్నది కాదని మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. కాగా, ఎల్లుండి జగిత్యాలలో జరగనున్న బహిరంగ సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

# తెలంగాణను తేజస్వీ అవమానించారు

మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బీజేపీ కర్ణాటక ఎంపీ తేజస్వీ సూర్య అవమానించారని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆయన అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు కూడా మెదపలేదని విమర్శించారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల్లో ఉండకూడదని డిమాండ్ చేశారు.డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని విపక్షాలు అడ్డుకున్నాయని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకుంటే కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా డీలిమిటేషన్‌తో కలిపి మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# రేవంత్ సభను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయవంతం చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథనిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం కాటారంలో జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, ఆయనతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, దానికి రైతు భరోసా పథకమే నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా బాధ్యతలను కేటాయించిన ఆయన, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను, పార్టీ శ్రేణులను కోరారు. కాటారం సభ ద్వారా రైతులకు భరోసా కల్పించడమే కాకుండా, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటి చెప్పబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# దక్షిణాదికి విపక్షాల చారిత్రక ద్రోహం..

మొదటి పేజీ తరువాయి

వ్యవహరించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని సంజయ్ మండిపడ్డారు.2026 తర్వాత జరగబోయే పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు రాజకీయ ప్రాధాన్యత కోల్పోయే ప్రమాదం ఉందని, దానిని అడ్డుకునేందుకే ప్రధాని మోదీ ఈ 'రక్షణ కవచం' లాంటి బిల్లును తెచ్చారని బండి సంజయ్ వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దక్షిణాది సీట్లను 50 శాతం పెంచేందుకు సిద్ధమని స్పష్టమైన హామీ ఇచ్చినా విపక్షాలు స్పందించకపోవడం దారుణమన్నారు. కేవలం రాజకీయ స్వార్థం కోసమే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకుని, దక్షిణాది ప్రజలకు కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగబోయే సీట్ల కోతకు విపక్షాలే బాధ్యత వహించాలని, ఈ ద్రోహాన్ని

# విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

మొదటి పేజీ తరువాయి

మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వకుండా విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం కేంద్రమంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయమని అన్నారు.బిల్లుకు వ్యతిరేకంగా ఉన్నదే కాకుండా దానిని కప్పిపుచ్చుకోవడానికి వారు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలు మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్ సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

# ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు వీగిపోవడాన్ని ఆమె ప్రజాస్వామ్యానికి దక్కిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు అసలు మహిళల హక్కుల కోసమో లేదా డీలిమిటేషన్ కోసమో తెచ్చింది కాదని ఆమె విమర్శించారు. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ వ్యూహాన్ని తిప్పికొట్టాయని, తద్వారా లోక్‌సభలో అధికార పక్షాన్ని ఓడించగలిగామని ఆమె పేర్కొన్నారు.ఎన్డీయే ప్రభుత్వానికి ఇది ఒక 'చీకటి రోజు' అని ప్రియాంక వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక కీలక బిల్లు లోక్‌సభలో ఓడిపోవడం ఇదే తొలిసారి అని, ఇది వారి వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం ఆడుతున్న రాజకీయ క్రీడను ప్రజలు గమనిస్తున్నారని, విపక్షాల ఐక్యత ఈ ఓటమి ద్వారా స్పష్టమైందని ఆమె పునరుద్ఘాటించారు.

# సీఎం రేవంత్‌ను బద్నాం చేసేందుకు యత్నం..

## హరీశ్‌పై ఎంపీ కిరణ్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 18: మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రొజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు. అక్కడ బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ వినతిపత్రం ఇచ్చారు. ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటామని కళలు కన్నారు. మా మామ తర్వాత నేను సీఎం అవుతా లేకపోతే మా కుటుంబ సభ్యులు అవుతారని హరీశ్ రావు భావించారు' అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో హరీశ్ రావు వేరే పార్టీల నాయకుల ఇళ్లకు వెళ్లలేదా అని ఎంపీ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్ విధానం క్రాస్ బీడ్ అంటున్న హరీశ రావు... అసలు బీఆర్ఎస్ విధానం క్రాస్ బీడ్ అంటూ వ్యాఖ్యానించారు. క్రాస్ ఓటింగ్ చేసి తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని విమర్శించారు. కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని ఆరోపించారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మాట్లాడారని ఎంపీ తెలిపారు. తాను స్వయంగా స్పీకర్ వద్ద సమయం తీసుకుని వెళ్లి తేజస్వి సూర్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఆందోళన చేశామని... స్పీకర్‌ను కలిసి తేజస్వి సూర్యపై ఫిర్యాదు చేశామని తెలిపారు. రేవంత్ రెడ్డి మళ్లీ, మళ్లీ ఉండాలి... కేసీఆర్ ఎప్పటికీ ఫామ్ హౌస్‌కు పరిమితం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గత బీఆర్ఎస్ పాలన చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసని.. మీ కుటుంబ పాలనతో తెలంగాణకు ఎప్పటికీ మర్చిపోలేని గాయం అయిందంటూ ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# రాజ్యాంగం మార్పు.. రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర...

మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోదీకి చిత్తశుద్ధి సరిగా లేనందునే రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిందన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది బీజేపీ ప్రభుత్వ దురుద్దేశమేనన్నారు. ఈ బిల్లులు వీగిపోవడానికి కారణమైన నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం లోక్ సభలో ఉన్న 543 సీట్లలో 1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మహిళా రిజర్వేషన్లపై సోమవారం వరకు కొత్త చట్టాలను రూపొందించి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలా బిల్లు తెస్తే ఇండియా కూటమితో కలిపి 2023 మాదిరిగా ఆ బిల్లుకు తాము మద్దతు ఇస్తామని, సోమవారం బిల్ పాస్ చేసుకొని... మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, నిపుణులతో చర్చించాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చని సీఎం అన్నారు. రాజ్యాంగాన్ని మార్చుతానంటే దేశ ప్రజలు ఒప్పుకోరని, దీంతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని మేం యోచిస్తే...దానిని కాంగ్రెస్ అడ్డుకుందని తమను బద్నాం చేసే పనిలో మోదీ, బీజేపీ పడ్డాయని సీఎం విమర్శించారు. అందులో భాగంగానే ఆందోళనలు చేపట్టారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధి చాటుకోవాలని, సరైన పద్ధతిలో బిల్లులు తయారు చేయాలని సీఎం సూచించారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారం తప్ప మరొకటి కాదన్నారు.కాంగ్రెస్ పార్టీకి దేశం మొదటి ప్రాధాన్యత అని, ఆ తర్వాత ప్రజలు, చివరగా పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రం తొలుత పార్టీ, తర్వాత సొంత విషయాలు, ఆ తర్వాతే దేశమని సీఎం విమర్శించారు. ఉత్తర, దక్షిణాల మధ్య అంతరాలు సృష్టించి అడ్డుగోడలు పెట్టొద్దని మోదీ, బీజేపీకి సీఎం హితవు పలికారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు భాగమేనని... దేశంలోనే దక్షిణాది ప్రజలు బతుకుతున్నారని, దేశ సేవలో తాము ఎవరికన్నా తక్కువ కాదని, దేశాన్ని కాపాడుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయన్నారు. 2009 లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు 15, 2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే... తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023 లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు.

# హర్మూజ్ మళ్లీ మూసివేత

మొదటి పేజీ తరువాయి

అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేసింది. హర్మూజ్ పై మళ్లీ కఠిన నియంత్రణ విధిస్తున్నట్లు నేడు ఓ ప్రకటనలో తెలిపింది. తమ ఓడరేవులకు వచ్చే నౌకలపై అమెరికా నేవీ దిగ్బంధనాన్ని కొనసాగించడమే ఈ నిర్ణయానికి కారణమని, ఇచ్చిన మాటను అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ ఆరోపించింది."ఇరాన్ నౌకలకు స్వేచ్ఛా రవాణాను అమెరికా పునరుద్ధరించే వరకు ఈ పరిస్థితిలో మార్పు ఉండదు. హర్మూజ్ జలసంధి కఠినంగా నియంత్రించబడుతుంది" అని ఇరాన్ సైనిక కమాండ్ తమ అధికారిక టెలివిజన్‌లో స్పష్టం చేసింది.ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, కేవలం రెండు రోజుల క్రితమే ఇరాన్ ఈ జలసంధిని తెరిచింది. అయితే, ఇరాన్‌తో విస్తృత ఒప్పందం కుదిరే వరకు నేవీ దిగ్బంధనం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.పర్షియన్ గల్ఫ్ నుంచి ఆయిల్ ఎగుమతులకు హర్మూజ్ జలసంధి ప్రధాన మార్గం. ప్రపంచ ఆయిల్ రవాణాలో దాదాపు 20 శాతం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇరాన్ తాజా నిర్ణయంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని, ఇది ప్రపంచ ఆయిల్ ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బయటకు వస్తే పులి సంగతి చెబుతాం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 18: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. బయటకు వస్తే పులి సంగతి చెబుతామని హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు.శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదు..

స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పా బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.



# ప్రజల నిర్ణయమే ఫైనల్ : ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు.**
**అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము**




**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18 :** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను



ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి వారి 18వ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన నర్ర బిక్షపతి పటేల్, రమా సంజీవరెడ్డి



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18 :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణంలో శాంతినగర్ కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో 18వ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ అధ్యక్షుడు నర్ర బిక్షపతి పటేల్, ఆలయ గౌరవ అధ్యక్షుడు రమా సంజీవరెడ్డి', ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు సపాన దేవ్,దేవేందర్ రాజు ఇరువురు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి 18వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామియే శరణం అయ్యప్ప' అనే నామస్మరణతో ఆలయమంతా మార్మోగింది. స్థానిక అయ్యప్ప స్వామి వారి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. దశాబ్దన్నరకు పైగా భక్తులకు కొంగుబంగారమై వెలుగొందుతున్న ఈ ఆలయంలో, ఈ వార్షికోత్సవం ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. తెల్లవారుజామునే ఆలయ ప్రధాన అర్చకులు గణపతి హోమం, సుప్రభాత సేవలతో వేడుకలను ప్రారంభించారు. స్వామి వారిని రకరకాల పుష్పాలతో, పట్టువస్త్రాలతో అత్యంత అందంగా అలంకరించారు.ప్రత్యేక అభిషేకాలు: స్వామి వారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోయింది. భజనలు డ అయ్యప్ప స్వామి సంకీర్తనలు: భక్తులందరూ కలిసి నిర్వహించారు. వార్షికోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం 'అన్న ప్రసాద వితరణ కార్యక్రమని గురు స్వామి బ్యాటరీ శంకర్ కుటుంబ సభ్యులతో కలసి సుమారు 1000 మందికి మధ్యాహ్నం వేళ భక్తులందరికీ స్వామి వారి ప్రసాదాన్ని, అన్న ప్రసాద వితరణ ను భక్తితో వడ్డించారు.



వందలాది మంది భక్తులు ఈ ప్రసాదాన్ని స్వీకరించారు. పటాన్ చెరువు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 18 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఈ వేడుకను ఒక పండుగలా జరుపుకున్నారు. "స్వామి వారి ఆశీస్సులతో ఈ 18 ఏళ్లుగా ఎంతోమందికి మేలు జరుగుతోంది. ఈ వార్షికోత్సవం మమ్మల్ని మరింత ఉత్సాహపరిచింది" అని భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పురుషోత్తం స్వామి, అవాంఛ సుధాకర్, పాటి శీను, నర్రా వీరస్వామి, భోజయ్య, శేఖర్, చందు, మహిళ సోదరీమణులు, రమ సంజీవరెడ్డి, నర శైలజ, మైలారం నాగరాణి, జగదేవి, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నిరసన

**లవ్ జిహాద్ మూకలు తరిమికొట్టాలి**
**వోరుగంటి సురేష్ కుమార్**
**హిందూ అమ్మాయిలు జాగ్రత్త కూసన్ సాగర్ హెచ్చరిక**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జిల్లా కలెక్టరేట్ వద్ద విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా పెరుగుతున్న లవ్ జీహాద్ సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేసే లక్ష్యంతో జరిగింది. ఇటీవల కాలంలో నాసిక్, హైదరాబాదు, బెంగళూరు, ఢిల్లీ, లక్నో వంటి నగరాల్లో అనేక లవ్ జీహాద్ కేసులు నమోదై, సమాజంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అమాయక హిందూ అమ్మాయిలను కార్యాలయాలు, కాలేజీల్లో ముస్లిం యువకులు పరిచయం చేసుకుని మాయమాటలతో, అబద్ధాలతో మోసం చేసి పెళ్లి చేసుకుంటూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనల వల్ల లక్షలాది హిందూ అమ్మాయిలు ఆత్మహత్యలు చేసుకుంటూ, కుటుంబ సంబంధాలను కోల్పోతూ ఉన్నారు. ఉగ్రవాద మనస్తత్వం కల్పిగిన కొంతమంది జిహాదీ ముస్లింలు ప్రణాళికాత్మకంగా హిందూ అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుని ప్రలోభాలు పెట్టి, మూడో, నాలుగో పెళ్లిలో చేసుకుని కుటుంబ సభ్యులపై కూడా అత్యాచారాలకు పాల్పడుతున్న సంఘటనలు దేశవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. స్త్రీలను పవిత్రంగా ఆరాధించే భారతదేశంలో ఇలాంటి దుర్ఘటనలు జరగటం అతి దుర్భరమని, ఇవి హిందూ సమాజాన్ని బలహీనపరుస్తూ దేశ భద్రతకు ప్రమాదకరమైనవని నిరసకులు చెప్పారు. కాబట్టి భారతదేశం నుండి లవ్ జీహాద్ మూకలను తరిమికొట్టాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహితుల తెలంగాణ ప్రాంత సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ ఈ డిమాండ్‌ను బలంగా ప్రకటించారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండి ఇలాంటి సమస్యలను ఎదుర్కొనాలని నాయకులు పిలుపునిచ్చారు. బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ కూసన సాగర్ మాట్లాడుతూ, లవ్ జీహాద్ పట్టి హిందూ అమ్మాయిలు అతి జాగ్రత్తగా ఉండాలని, ముస్లిం అబ్బాయిల మోసపు మాటలు నమ్మవద్దని హెచ్చరించారు. అనంతరం భారత రాష్ట్రపతి శ్రీ ద్రౌపది ముర్మూ కి జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం పంపేందుకు కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్





ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విభాగ్ మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, బజరంగ్దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ దేవేందర్, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరు మురళి, జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ గొడ్ల రాజయ్య, పాల్వంచ ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న, పాల్వంచ ప్రఖండ కార్యదర్శి దాసరి మాధవరావు, పాల్వంచ ప్రఖండ సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్, పాల్వంచ ప్రఖండ మాతృశక్తి సంయోజిక మంద వెంకటరమణ, కొత్తగూడెం ప్రఖండ కార్యదర్శి అగుల్ల యాకయ్య, చర్ల ప్రఖండ ఉపాధ్యక్షులు జట్టి వెంకటేశ్వర్లు, మరికొందరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** శనివారం రోజున ఆలేరు ఆర్.పి.ఆర్.పి స్థానిక బాలికల హాస్టల్ ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ హాస్టల్ లో వసతులు పరిశీలించి, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు మరియు మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించవలసినదిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కోమల్ల మౌనిక హరీష్, పస్తం అంజనేయులు, జూకంటి సంపత్, జెట్ట నీరజ తదితరులు పాల్గొన్నారు.





# పటాన్‌చెరులో అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్**

పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18 :
పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేడుకలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆలయానికి విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# వేసవి వేడిని ఎదుర్కొనేందుకు ప్రత్యక్షంగా రంగంలోకి దిగిన మేయర్ మూడ్ గణేష్






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండాలని సంకల్పంతో మేయర్ మూడ్ గణేష్ స్వయంగా ముందుండి పలు కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. ప్రజల అవసరాలపై అప్రమత్తంగా స్పందిస్తూ అమలు స్థాయిలో చర్యలు తీసుకుంటున్న నాయకత్వం ఇదే అని మేయర్ గణేష్ మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, వివిధ పార్టీల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు రామవరం (కొత్తగూడెం) హెడ్ ఆఫీస్ (కొత్తగూడెం) పోస్ట్ ఆఫీస్ (కొత్తగూడెం) బస్టాండ్ ఆటో స్టాండ్ (కొత్తగూడెం) రైల్వేస్టేషన్ (కొత్తగూడెం) కూరగాయల మార్కెట్ (కొత్తగూడెం) దమ్మపేట సెంటర్ (పాల్వంచ) అంబేద్కర్ సెంటర్ (పాల్వంచ)మున్సిపల్ ఆఫీస్ (పాల్వంచ) బస్టాండ్ (పాల్వంచ) లలో ప్రజల కష్టాన్ని అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపిస్తున్న మేయర్ మూడ్ గణేష్ నాయకత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల సేవే లక్ష్యంఅనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్న నాయకుడు మేయర్ మూడ్ గణేష్.

# హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా మంచాల రఘు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రానికి చెందిన మంచాల రఘు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ ఆబిడ్స్ లోని సుజాత హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారి ఎస్.శ్రీనివాస్ రెడ్డి పరిశీలకులు, అధ్యక్షులు ఎస్. మధుసూదన్ సమక్షంలో ఎన్నిక జరిగింది. 16వ తేదీ ఏప్రిల్ 2028 వరకు పదవి కాలం రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని వివరించి ధ్రువీకరణ పత్రం శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా మంచాల రఘును అభినందించారు. తనకిచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పదవికి మరింత వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తూ ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఎన్నుకున్న సందర్భంగా కృతజ్ఞతలు చెబుతూ మాట్లాడారు.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, సెంట్రల్ డెస్క్:**
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పార్లమెంట్లో బిల్లులు వీగిపోయిన క్రమంలో బీజేపీ.. నేడు దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ ఇంటి ఎదుట నిరసన, ఆందోళనలు చేపట్టాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంది.బీజేపీ నిర్ణయంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తార్నాకలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు బీజేపీ నాయకులు పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని విమర్శించారు. నారీశక్తికి ద్రోహం చేసిన ఆ పార్టీని వదిలిపెట్టబోమని వ్యాఖ్యానించారు. మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ఆ పార్టీ తీరును గల్లీగల్లీలో ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. నారీశక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను మహిళా లోకం ఎప్పటికీ క్షమించదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టాలనుకున్న నిరసనలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక పారాయణం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ బృందం భక్తిశ్రద్ధలతో సామూహిక పారాయణం చేశారు. లలిత సహస్ర పారాయణం, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా సామూహికంగా పఠించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెంట రజిత,పుష్పలత, రంగ లక్ష్మి, చామకూర అరుణ, బెజుగం స్వప్న, నాల్ల పద్మ, బోగ లత, బిర్రు లక్ష్మి, రేపాక భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికుల జీతాలు చెల్లించాలని నిరసన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట పెండింగ్ లో ఉన్న తమ జీవితాలు వెంటనే చెల్లించాలని పారిశుధ్య కార్మికులు గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. రాజపేట మండలం బొందుగుల గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలకు పైగా జీతాలు రావాల్సి ఉందని సెక్రటరీని అడిగితే జీతాలు రాలేదంటూ, ఉన్నప్పుడిస్తానంటూ దాటవేస్తున్నాడన్నారు. గతంలో పై అధికారులకు గుర్తు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. జీతాలు రాక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి టైం కి జీతాలు ఇచ్చేట్లుగా కృషి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి : డిఎస్పీ ఆదినారాయణ**

**కొత్తగూడెం, ఏప్రిల్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరివ్- ఆలివ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు. ప్రజల భద్రత, శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్



వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానం చేయాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, నారాయణఖేడ్ :**
ప్రతి ఆరోగ్యవంత వ్యక్తి రక్తదానం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్, సంగారెడ్డి,మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.ఏ ఖైసర్, సంతోష్ రావు పాటిల్ అన్నారు. శనివారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తదానం మహాదానం అని, ఇది ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన సేవ అని అన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు, శస్త్రచికిత్సలు వంటి సందర్భాల్లో రక్తం అవసరం పెరుగుతుందని, రక్త నిల్వలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు, స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి నిర్వాహకులు ప్రశంసలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆయా మండలాల ఎస్సైలు, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, బాధ్యులు రాజు, శేఖర్, యూసుఫ్, జర్నలిస్ట్ పరమేష్, ఫయాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పంటకు విలువ లేదు..? ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూతలు.!

**ఎమ్ఎస్‌పీ మాటల్లోనే క్వింటాల్‌కు 300 రూపాయలు నష్టం**

**వర్షాల భయంతో రైతులు ఆందోళన**

**మధ్యవర్తుల దందా జోరు. అధికారుల మౌనం రైతుల ఆగ్రహం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో యాసంగి వరి కోతలు దాదాపు 30 రోజులుగా మండల వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. చాలా గ్రామాల్లో కోతలు పూర్తిగా ముగిసే దశకు చేరుకున్నప్పటికీ, రైతులకు అత్యవసరమైన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. ఈ జాప్యం రైతుల్లో తీవ్ర ఆగ్రహాన్ని, నిస్సహాయతను రేకెత్తిస్తోంది. సంవత్సరాంతం కష్టపడి, అప్పులు చేసుకుని, విత్తనాలు, ఎరువులకి డబ్బు ఖర్చు చేసి పండించిన పంట ఇప్పుడు వారి చేతుల్లోనే చిక్కుకుపోయింది. పంట పండించిన ఆనందం క్షణాల్లోనే ఆందోళనగా, భయంగా మారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం.. కేసీఆర్ హయాంతో పోలికలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల సమస్యలు పెరిగాయి. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు కోతలు ప్రారంభమైన రోజు నుంచే కొనుగోలు కేంద్రాలు తెరిచి, ఎమ్ఎస్‌పీకి పంట కొనేవారు. ఇప్పుడు 30 రోజులు గడిచినా మార్కెట్ యార్డులు మూగవైఖరి" అని మండల రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పీ) కేవలం మాటల్లోనే ఉందని, కాంగ్రెస్ పాలిత ప్రభుత్వం నేల మీద అమలు చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఒక్కో క్వింటాల్‌కు 200 నుంచి 300 రూపాయలు వరకు నష్టం వాటిల్లుతోందని, "కేసీఆర్ హయాంలో ఇలాంటి సమస్యలు లేవు అని" రైతులు తెలుపుతున్నారు. పంట నిల్వ సమస్యలు వర్షాల భయం, మానసిక ఒత్తిడి కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యాన్ని పొలాల్లోనే లేదా ఇళ్ల వద్ద గుంపులుగా నిల్వ చేయాల్సి వస్తోంది. వర్షాలు పడితే తడిసిపోతుందనే భయం, తేమ పెరిగితే నాణ్యత తగ్గిపోవడం, గిడ్డంగులు లేకపోతే దోమలు, చెమటలతో నష్టం పెరగడం -- ఇవన్నీ రైతుల మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. "కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలు చూసి స్పందించకపోతే ఏమి చేయాలి? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యవర్తుల దందా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఫలితం మధ్యవర్తులు గ్రామాలకు చేరుకుని తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. రైతులకు డబ్బు అవసరం, నిల్వ సమస్యలు కారణంగా వారు ఒప్పుకుంటున్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యవర్తులకు మద్దతు ఇస్తోంది అని ఆరోపిస్తున్నారు.

**రైతుల డిమాండ్లు:**
రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకుంటూ, వెంటనే



కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. ఎమ్ఎస్‌పీకి ధాన్యం కొనాలి, గ్రామ స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి, మధ్యవర్తులపై కట్టడి విధించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల మౌనం.. రైతుల ఆగ్రహం పెరుగుతోంది. 30 రోజులు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వ అధికారుల స్పందన లేదు. ఎమ్ఎస్‌పీ అమలు ఎప్పుడు? ప్రజల పన్నులతో నడిచే వ్యవస్థ ఎందుకు విఫలమవుతోంది? "కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి సమస్యలు ఉండేవి కావని" రైతులు అంటున్నారు. ఈ నిర్లక్ష్యం ఆగ్రహంగా మారే ప్రమాదం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అనీ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ హరిత**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారశీ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాల, కళాశాలలో ఆసిఫాబాద్ మండలంకు చెందిన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరేడ్డితో కలిసి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన -2027 లో భాగంగా మెదటి విడత ఇళ్ళ గణన కార్యక్రమము వచ్చే నెల 11 నుండి జిల్లాలో ప్రారంభమవుతుందని ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. ఇళ్ళ గణన సమయంలో ఇంటి యజమానికి 32 ప్రశ్నలకు సమాధానాలు తీసుకోవలసి ఉంటుందని పూర్తిగా డిజిటల్ పద్దతిలో ఇళ్ళ గణన ఉంటుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన కార్యక్రమము చేపట్టాలన్నారు. శిక్షకులు చెప్పే ప్రతి అంశమును శ్రద్దగా విని నోట్ చేసుకోవాలన్నారు. ఏదైనా అంశము అర్థం కాకపోతే



శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇళ్ళ గణన కొరకు 994 మంది ఎన్యుమరేటర్లు 174 మంది సూపర్ వైజర్లు, విధులు నిర్వహిస్తున్నారని విరే కాకుండా చార్జ్ అధికారులు, అడిషనల్ చార్జ్ అధికారులు, కంప్యుటర్ ఆపరేటర్లు, విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన ప్రక్రియను చేపట్టాలన్నారు.

# బాబాసాగర్‌లో మురికినీటి సమస్య....

### అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆవేదన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింత మానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామంలోని నాయకపూగూడ 1వ వార్డులో తాగునీటి సేకరణ ప్రాంతంలో మురికినీరు, బురద నిల్వతో తీవ్ర సమస్య నెలకొంది. పలుమార్లు తెలియజేసినా అధికారులు స్పందించకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కారణంగా తాగునీటి కాలుష్యం, దోమల వ్యాప్తి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టి, శాశ్వత పరిష్కారం కల్పించాలని అధికారులు కోరుతున్నారు.

## కాగజ్‌నగర్‌లో పద్మశాలి సేవా సంఘం తాత్కాలిక కార్యవర్గం ఎన్నిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలి కమ్యూనిటీ హాలులో పట్టణ పద్మశాలి సేవా సంఘం తాత్కాలిక నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుల్లపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శిగా వడ్నాల వెంకన్న, జాయింట్ సెక్రటరీగా భోగ వెంకటేశం, ఖజాంచీగా కొక్కుల మురళిని ఎంపిక చేశారు. కుల పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో టి.ఎల్.ఎం సామాగ్రి పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మండల కేంద్రంలో భవిత కేంద్రంలో టి ఎల్ ఎం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి కె.హరిత ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి భవిత కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా వారికి అందుతున్న సహాయ సహకారాల గురించి మరియు వారికి ఉన్నటువంటి సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. (ఐ ఈ ఆర్ పి) లు దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు తెలుసుకొని వారిని అభినందించడం జరిగింది. పాలనాధికారి మాట్లాడుతూ దివ్యంగ విద్యార్థులను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఇతర విద్యార్థుల లాగే దివ్యాంగ విద్యార్థులను కూడా అన్ని రంగాలలో ప్రోత్సహించాలని తెలియజేయడం జరిగింది. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల ఆటల పోటీలలో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ లలిత, ఆసిఫాబాద్ మండల విద్యా అధికారి సుభాష్ , విలీన విద్యా కోఆర్డినేటర్ శాంతి కుమార్ మరియు (ఐఇఆర్పి) లు పాల్గొన్నారు.

# రెబ్బనలో మండలంలో అంబలి పంపిణీ ప్రారంభం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ వద్ద అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థాన ప్రధాన అర్చకుడు దేవార వినోద్ స్వామి ఆధ్వర్యంలో తహసీల్దార్ సూర్యప్రకాశ్, ఎస్‌ఐ వెంకటకృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవిలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ సేవా కార్యక్రమాన్ని గత 8 ఏళ్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబలి పంపిణీతో దాహం, వేడి ప్రభావం తగ్గుతుందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇండ్ల గణన లెక్కలు నిర్వహించాలి... తహసీల్దార్ ప్రదీప్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా ఇండ్ల గణన లెక్కలు నిర్వహించాలని రాజపేట తహసీల్దార్ వి.ప్రదీప్ సూచించారు. జనాభా లెక్కలు 2027 లో భాగంగా మొదటి దశ ఇండ్ల గణన కోసం ఎంపిక కాబడిన ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంను రాజపేట మండల ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ వి.ప్రదీప్ శనివారం ప్రారంభించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, ఆర్ఐ నర్సింహులు, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, రాజపేట ప్రధాన ఉపాధ్యాయులు తడ్కారాజు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన ఫీల్డ్ ట్రైనర్స్ సత్తి రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సెయింట్ జెకారియస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజపేట మండలం జాల గ్రామంలోని జాల సెయింట్ జెకారియస్ పాఠశాలలో యు.కే.జి, నుండి 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ జెకారియస్ హై స్కూల్ కౌంట్ సంస్థ అధినేత బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ డెక్సర్ తిమోతి జాన్ గొల్లపల్లి ల ఆధ్వర్యంలో జాల గ్రామంలోని సెయింట్ జెకారియస్ పాఠశాలలో పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్ అధ్యక్షతన యూకేజీ, 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించారు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20--26 వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, వంటగదుల మెరుగుదల, చిన్నపాటి మరమ్మత్తులు చేపట్టాలని, విద్యార్థులకు క్విజ్, స్కిల్ డెవలప్మెంట్, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఈ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సైబర్ నేరగాళ్ల టార్గెట్ వాళ్లే.. ఆ లింక్స్ క్లిక్ చేస్తే

# మీ అకౌంట్ ఖాళీ: సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, సెంట్రల్ డెస్క్ :**
ప్రజలు సులభమైన మార్గాల్లో, తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బు సంపాదించాలనుకోవడమే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోందన్నారు సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు. మీ అత్యాశే వారి పెట్టుబడి.. కష్టపడకుండా డబ్బు వస్తుందని ఎవరైనా చెబుతున్నారంటే.. దాని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని గ్రహించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ బాగా చదువుకున్న వారు సైతం ఈ మాయమాటల ట్రాప్‌లో పడి లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. పరువు పోతుందన్న భయంతో చాలామంది బయటకు చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. ప్రతి దానికి ఫోన్ మీద అతిగా ఆధారపడటం వల్లే ఈ మోసాలు పెరుగుతున్నాయని చెప్పారు. కేవలం 299 రూపాయలకే లక్కీ డ్రాలో కారు వస్తుందనే మాటలు నూటికి నూరు శాతం అబద్ధమన్నారు. మీరు వందల రూపాయలే కదా అని ఆశపడితే.. నేరగాళ్లు ఇలా వేల మందిని మోసం చేసి లక్షలు గడిస్తున్నారని చెప్పారు. మీ ఫోన్‌కు వచ్చే ప్రతి అపరిచిత లింక్‌ను క్లిక్ చేయొద్దని.. మీకు తెలిసిన వారు పంపిన నమ్మకమైన లింక్స్‌ను మాత్రమే ఓపెన్ చేయాలని డీసీపీ అరవింద్ సూచించారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని చెప్పారు. మోసం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేస్తే, మీ డబ్బు తిరిగి వచ్చే అవకాశం మెరుగ్గా ఉంటుందన్నారు. అనవసరంగా అత్యాశపడి కష్టార్జితాన్ని సైబర్ దొంగల పాలు చేసుకోవద్దని... అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# డబ్బా ఎక్స్ రోడ్ వద్ద మాలి సంఘం కొత్త కమిటీలు ఏర్పాటు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా ఎక్స్ రోడ్ ధరంపల్లి వద్ద మాలి సంక్షేమ సంఘం, యువజన సంఘం నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ ఆధ్వర్యంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను సన్మానించిన అనంతరం, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అరైవ్ - అలైవు కార్యక్రమం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం సాయంత్రం కాగజ్ నగర్ మండలంలోని ఈస్ గాం చౌరస్తాలో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్--అలైవు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ ఇస్లావత్ నరేష్ లు రోడ్డు భద్రత గురించి పాటించాల్సిన నియమాలపై ద్విచక్ర వాహదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహందారులు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ద్విచక్ర వాహందారులకు తలకు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని తెలియజేస్తూ గులాబీ పువ్వులు వారికి అభిమాన కానుకగా అందించారు

# అభినవ్ రెడ్డితో చిలుకోడు నేతల భేటీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18 :**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శనివారం చిలుకోడు గ్రామానికి చెందిన నాయకులు నూకల అభినవ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ పరిస్థితులు, భవిష్యత్ ప్రణాళికలపై అభిప్రాయాలు వెల్లడించారు. భేటీలో రాగం లాజర్, పందిరి ఉపేందర్, మిర్యాల వీరన్న పాల్గొని గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని నిర్ణయించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన... ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం శనివారం యాదగిరిగుట్ట మండలంలోని రాళ్లజనగాం, దాతరుపల్లి , మల్లాపురం, కాచారం, చోళ్ళేరు గ్రామాలలో ఎఫ్.పీ.ఓ ఆధ్వర్యంలో నిర్వహించే ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల నాయకురాళ్లు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నరు

# దశాబ్దాల రాజకీయ కుట్రలో అలసిపోయిన ఓడిపోయిన భారతీయ మహిళ

**మహిళల 33% రిజర్వేషన్ బిల్లు ఆగిపోవడం భారతీయ మహిళల ఆశలకు పెద్ద దెబ్బ**
**గున్నాబత్తుల పూజా అనూష అధ్యక్షురాలు మణికర్ణిక యువజన సంఘం**



**జగ్గంపేట, ఏప్రిల్ 18, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
దేశంలోని మహిళలు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళల 33% రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో మెజారిటీ ఓటింగ్ లేకుండా ఆగిపోవడం చాలా బాధాకరమని మణికర్ణిక యువజన సంఘ అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజా అనూష అన్నారు. మహిళలకు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించేందుకు ఈ బిల్లు ఎంతో కీలకమైందని, ఇది కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా మహిళా సాధికారతకు బలమైన అడుగు అని ఆమె పేర్కొన్నారు. కానీ ఈ బిల్లును ముందుకు తీసుకురాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఆలస్యం చేయడం భారతీయ మహిళలపై జరుగుతున్న అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశ నిర్మాణంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నప్పటికీ, రాజకీయాల్లో మాత్రం సరైన ప్రాతినిధ్యం దక్కకపోవడం విచారకరమన్నారు. మహిళల ఓట్లతో గెలిచే నాయకులు, మహిళల హక్కుల విషయంలో మాత్రం మౌనం పాటించడం బాధాకరమని అన్నారు. పార్లమెంట్‌లో ఈ బిల్లు ఆగిపోవడం అనేది కేవలం ఒక బిల్లు నిలిచిపోవడం కాదు, కోట్లాది మహిళల ఆశలు నిలిచిపోవడమేనని ఆమె అన్నారు. దశాబ్దాలుగా సాగుతున్న రాజకీయ కుట్రల్లో భారతీయ మహిళను అలసిపోయేలా చేసి, వెనక్కి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థాలను పక్కన పెట్టి మహిళల హక్కులను గౌరవించి, మహిళా రిజర్వేషన్ బిల్లును భవిష్యత్తులో ఐనా ఆమోదించాలని గున్నాబత్తుల పూజా అనూష కోరారు మహిళల గౌరవం, సమానత్వం, నాయకత్వానికి ఇది చారిత్రాత్మక అవసరమని ఆమె స్పష్టం చేశారు.

## డీలిమిటేషన్ బిల్లును ఓడించడం దక్షిణ భారత

# ఉనికిని కాపాడటమే : మరోతి శివ గణేష్

**కాంగ్రెస్ మిత్రపక్షాలతో కలిసి ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని వ్యాఖ్య**
**మహిళా రిజర్వేషన్ అమలుకు కాంగ్రెస్ పూర్తి మద్దతు**
**ఎన్డీఏపై ద్వంద్వ వైఖరి, రాజకీయ కుట్రల ఆరోపణలు**
**రాష్ట్రాలకు అసెంబ్లీ సీట్లు పెంపు విషయంలో స్పష్టత ఇచ్చిన శివ గణేష్**





**జగ్గంపేట, ఏప్రిల్ 18, హైదరాబాద్ పల్స్ న్యూస్:**
జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ బలభద్రపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్ బిల్లును మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఓడించడం ద్వారా దక్షిణ భారతదేశ రాజకీయ ఉనికిని కాపాడినట్లు తెలిపారు. అలాగే ఇది దేశ సమగ్రతను రక్షించే కీలక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం సంకుచిత ఆలోచనలతో, ప్రాంతీయ మరియు మతతత్వ రాజకీయాలతో ముందుకు సాగుతోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో 543 ఎంపీ స్థానాలను 850కి పెంచే ఉద్దేశంతో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వెనుక ఉత్తర భారత రాష్ట్రాల ఆధిపత్యాన్ని పెంచే ప్రయత్నం ఉందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ అమలును ఈ బిల్లుతో అనుసంధానం చేయడం ప్రజలను మోసం చేసే చర్యగా అభివర్ణించారు. మరోవైపు, 2023లో కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షాల మద్దతుతో మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారిందని గుర్తు చేశారు. 2026 లోపు జనగణన పూర్తి చేసి 33% మహిళా రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. అదనంగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల పెంపు విషయానికి డీలిమిటేషన్ బిల్లుతో సంబంధం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం ఆయా రాష్ట్రాలకు స్థానాల పెంపు అధికారం ఇప్పటికే ఉందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వత్సవాయి సత్యనారాయణ రాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ, చంద్రమౌళి వెంకటరత్నం, బొల్లం బాపిరాజు, గుర్రాల రత్నాజీ రావు, నేదూరి భాస్కరరావు, బుద్ధ యతిరాజులు, కొండ శ్రీను, జోడ చైతన్యకుమార్, గొంపా కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంట కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
యాసంగి 2025-26 ధాన్యం కొనుగోలు పై అదనప కలెక్టర్ వేణుగోపాల్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్లు, ఎఫ్సీఐ అధికారులు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, అప్రమత్తతతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సుమారు 83,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించి, అర్హమైన ధాన్యానికి మాత్రమే కొనుగోలు పత్రాలు, టోకెన్లు జారీ చేయాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు రైతులు తెస్తున్న పి.ఆర్ -126 వరి రకం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ రకంలో పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్య కారణంగా ఎఫ్‌సీఐ వద్ద బియ్యం ఆమోదం పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలియజేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్‌సీఐ వద్ద బియ్యం సజావుగా ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న సంస్థలు రైతులకు తగిన సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉన్న నేపథ్యంలో రైతులు ఎండల సమయంలో కేంద్రాలకు రాకుండా, వాతావరణం చల్లబడిన తర్వాత ధాన్యాన్ని తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతికి అవసరమైన హమాలీలు, గోదాం స్థలాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు వరి కొనుగోలు సిబ్బందికి శిక్షణ అందించి, సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విద్య చందన, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. ప్రేమ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి త్రినాధ్ బాబు, జిల్లా సహకార అధికారి రాజశేఖర్, ఎఫ్‌సీఐ అధికారులు వెంకట రమణ, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బందోబస్తుకు వెళ్లే హోంగార్డ్స్‌కు జిల్లా ఎస్పీ కిట్లు పంపిణీ




**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 18, సంగారెడ్డి ప్రతినిధి:**
తమిళనాడు రాష్ట్రంలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులకు వెళ్తున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన 38 మంది హోంగార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మెడికల్ మరియు కనీస అవసరాల కిట్లను అందజేశారు. విధుల్లో ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఎన్నికల విధులకు వెళ్తున్న హోంగార్డ్ సిబ్బందికి అవసరమైన ప్రాథమిక ఔషధాలు, బిస్కెట్లు, వ్యక్తిగత అవసరాల సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఎన్నికల విధులు బాధ్యతాయుతమైనవని, సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సౌకర్యార్థం ఈ కిట్లు అందజేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు జిల్లా పోలీసు డ్యూటీ డాక్టర్‌ను సంప్రదించి, మందుల వివరాలను తెలుసుకోవచ్చని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో లేదా వ్యక్తిగత సమస్యలుంటే అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నరేందర్, పోలీసు డ్యూటీ డాక్టర్ జ్యోతి, ఆర్ఐలు నరేందర్, సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ అశోక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్ర కుట్రను భగ్నం చేసిన ఢిల్లీ పోలీసులు..3 రాష్ట్రాల్లో నలుగురు అరెస్ట్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా పేలుళ్లకు భారీ ఉగ్రకుట్రను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీస్ అరెస్టు చేశారు. టాయ్ కార్లలో ఐఈడీ అమర్చి బాంబు పేలుళ్లకు పాల్పడేందుకు కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. వీరంతా ఆన్ లైన్ ద్వారా తీవ్రవాదులచే ప్రేరేపించబడిన ఉగ్రవాద ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేస్న్తు?న్న ఉగ్రవాద ముఠాగా అనుమానిస్తున్న నలుగురు వ్యక్తులను శనివారం (ఏప్రిల్ 18) పోలీసులు అరెస్ట్ చేశారు.మహారాష్ట్ర, ఒడిశా, బీహార్ నుంచి వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఖొరాసాన్ లష్కర్, ఖలీఫా రాజ్యస్థాపన వంటి కథనాలతో ప్రభావితులయ్యారని పోలీసులు చెబుతున్నారు. గజ్వాఏ హింద్ లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. వీరంతా ఎన్ క్రిప్టెడ్ డిజిటల్ ప్లాట్ ఫాం ల ద్వారా ఇతరులను ఉగ్రవాదులుగా మార్చేందుకు యత్నిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఐఈడీ తయారి పదార్థాలు, కమ్యూనికేషన్ పరికరాలు, మొబైల్ ఫోన్లు డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుల్లో థానేకు చెందని మోసైబ్ అహ్మద్, ముంబైకి చెందిన మహ్మద్ హమ్మద్, భవనేశ్వర్ కు చెందిన షేక్ ఇమ్రాన్, బీహార్ లోని కతిహార్ కు చెందిన మహ్మద్ సోహైల్ గా గుర్తించారు.




పేలుళ్లకు కుట్ర, రిక్రూట్ మెంట్స్, నిధులు సేకరణవంటి అంశాలపై ఈ ముఠా ఎన్ క్రిప్టెడ్ క్లోజ్డ్ సోషల్ మీడియా గ్రూపుల ద్వారా పనిచేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు క్యూఆర్ కోడ్లు, బ్యాంకు ఖాతాల ద్వారా క్రౌడ్ ఫండింగ్ కు కూడా ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ముఠాలోని సభ్యులు కొందరు ఐఈడీ తయారికి సామాగ్రి సేకరణ, మరికొందరు నియామకాలు, ఇంకొందరు శిక్షణ ప్రణాళికలు, ప్రచారంపై దృష్టి సారించినట్లు దర్యాప్తులో తేలింది. డిసెంబర్ 2025లో నిందితులలో ఒకరు ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్, ఇండియా గేట్‌తో సహా పలు కీలక ప్రదేశాలలో రెక్కీ నిర్వహించినట్లు భావిస్తున్నారు. నిందితులు ఆన్‌లైన్ భావజాల కంటెంట్, జాకిర్ నాయక్‌తో సహా పలువురి మత ప్రసంగాల ప్రభావితులైనట్లు తేలిందని పోలీసులు తెలిపారు.

# పట్టణ పద్మశాలి సేవా సంఘం తాత్కాలిక కార్యవర్గం ఎన్నిక







**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాలులో శనివారం రాత్రి 8 గంటలకు పట్టణ పద్మశాలి కుల పెద్దలు సింధం చంద్రయ్య, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి రమేష్, మహిళా విభాగం సభ్యులు మామిడాల మమత పొన్న స్రవంతి ఆధ్వర్యంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం తాత్కాలిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా గుల్లపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శిగా వడ్నాల వెంకన్న, జాయింట్ సెక్రెటరీగా భోగ వెంకటేశం కోశాధికారిగా కొక్కుల మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్బంగా విశేష స్పందన




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ బౌరంపేట్ హిందూ సమ్మేహేళనలో ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శతాబ్ది వేడుకలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం , దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఉదయ్ మహారాజ్ స్వామీజీ (యోగధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హిందూ ధర్మ ప్రచారకులు బోధన్) హాజరై ధార్మిక విలువలు, సంస్కృతి పరిరక్షణపై సందేశం ఇచ్చారు. మహిళా వక్తగా ఉషా ముదిగొండ (రాష్ట్ర సేవికా సమితి, బర్కత్ పూర, భాగ్ ప్రముకులు, భాగ్యనగర్ ఏబీవీపీ వైస్ ప్రెసిడెంట్) హాజరై యువతలో దేశభక్తి, సేవా భావం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్య వక్తగా గాజుల శివశంకర్ (ఆర్ ఎస్ ఎస్ ప్రచారకులు, తెలంగాణ ప్రాంతీయ ప్రముకులు ) పాల్గొని హిందూ సమాజ ఐక్యతపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా భజనలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానిక యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చారు. గ్రామంలోని వివిధ కాలనీల నుండి వచ్చిన ప్రజలు ఏకమై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడం విశేషం..



# అక్రమ సిగరెట్ల వ్యాపారానికి అడ్డాగా పాకిస్థాన్.. ప్రపంచంలోనే నంబర్ వన్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, సెంట్రల్ డెస్క్:** ప్రపంచంలోనే అక్రమ సిగరెట్ల వ్యాపారానికి పాకిస్థాన్ అతిపెద్ద అడ్డాగా మారిందనే సంచలన నిజాన్ని బ్రిటిష్ అమెరికన్ టొబాకో గ్రూప్ ప్రతినిధి సైమన్ ట్రస్లర్ బయటపెట్టారు. పాకిస్థాన్ మార్కెట్లో దొరికే సిగరెట్లలో 55 శాతం అంటే సగానికి పైగా అక్రమ మార్గంలో వస్తున్నవేనని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వానికి రావలసిన పన్నులు భారీగా ఎగవేతకు గురవుతుండటంతో, దేశీయ పన్నుల వ్యవస్థకు ఇది పెద్ద సవాలుగా మారింది. ఫెడరల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూ ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ.. పరిస్థితి రోజురోజుకూ అదుపు తప్పుతోందని రిపోర్ట్స్ స్పష్టం చేస్తున్నాయి.పాకిస్థాన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సిగరెట్ పన్ను విధానం ఘోరంగా విఫలమైందని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ తాజా రిపోర్ట్ పేర్కొంది. పన్నులు పెంచడం ద్వారా అదనపు ఆదాయం వస్తుందని లేదంటే సిగరెట్ల వాడకం తగ్గుతుందని ప్రభుత్వం భావించింది. వాస్తవానికి 2012 నుండి పాకిస్థాన్‌లో ఏటా వినియోగం దాదాపు 8వేల కోట్ల సిగరెట్లు వద్దే స్థిరంగా ఉంది. పన్నుల పెరుగుదల వల్ల లీగల్ బ్రాండ్ల ధరలు ఆకాశాన్ని తాకడంతో.. వినియోగదారులు తక్కువ ధరకు దొరికే




ఇల్లీగల్ బ్రాండ్ల వైపు మళ్లారు. ఫలితంగా వినియోగం తగ్గకపోగా, ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ డేటా ప్రకారం 2024లో పాకిస్థాన్‌లో పన్నుకు ముందు సిగరెట్ల ధర ప్రపంచ సగటులో 20 శాతం కంటే తక్కువగా ఉంది. ఇది స్థానిక తయారీదారులు పన్నులు ఎగ్గొట్టి అక్రమంగా సిగరెట్లను విక్రయించడానికి పెద్ద ప్రేరణగా మారుతోంది. తక్కువ తయారీ ఖర్చు కారణంగా అక్రమంగా విక్రయిస్తే వారికి లాభాల మార్జిన్ ఎక్కువగా ఉంటుందని నివేదిక పేర్కొంది. మొత్తానికి పాకిస్థాన్ పన్ను విధానం సిగరెట్ల వినియోగాన్ని అరికట్టడంలో విఫలమవ్వడమే కాకుండా.. బ్లాక్ మార్కెట్‌ను పెంచి పోషిస్తోందని లెక్కలు చెబుతున్నాయి.

# వేసవి వేడిలో ప్రజలకు తాగునీటి సేవ - ఉప్పరగూడెంలో చలివేంద్రం ప్రారంభం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18 :** సీరోల్ మండలం ఉప్పరగూడెం గ్రామ పంచాయతీలో చలివేంద్రం ప్రారంభోత్సవం శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ ,ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. చలివేంద్రాన్ని సీరోల్ ఎస్ఐ సతీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో చలివేంద్రం ఏర్పాట్లు చేపట్టారు. గ్రామానికి వచ్చే ప్రయాణికులు, కూలీలకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల కోసం చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు సర్పంచ్ మల్లికంటి సురేష్, పాలక మండలి సభ్యులు, ఎస్ఐ సతీష్‌కు అభినందనలు తెలిపారు.

# నేతన్న మెగా వైద్య శిబిరం ప్రారంభించిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు చేనేత జోలి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సంబంధిత వార్డు ప్రజలందరూ కూడా ఉచిత క్యాంప్ ను వినియోగించుకుని ఉచిత పరీక్షలు చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాజియా, రెహమాన్, జహంగీర్ మరియు భోజిన శారధ, ఉదయ్, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# 40 ఏళ్ల తర్వాత చేయించుకోవాల్సిన ముఖ్యమైన పరీక్షలు

ఇంటర్నెట్ డెస్క్: 40 ఏళ్ల తర్వాత శరీరంలో చాలా మార్పులు వస్తాయి. అందుకే అప్పుడప్పుడు కొన్ని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. దీని వల్ల వ్యాధులు ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చు. ఇప్పుడు, 40 ఏళ్ల తర్వాత చేయించుకోవాల్సిన ముఖ్యమైన పరీక్షలు ఏవో తెలుసుకుందాం..

బ్లడ్ షుగర్ టెస్ట్
కొలెస్ట్రాల్ టెస్ట్
బీపీ టెస్ట్
థైరాయిడ్ టెస్ట్
విటమిన్ లెవెల్స్ చెక్ టెస్ట్
అవసరమైతే గుండె సంబంధిత పరీక్షలు, ఇతర చెకప్‌లు కూడా చేయించుకోవాలి.

ఎందుకు చేయించుకోవాలి?
కొన్ని వ్యాధులు మొదట్లో ఎలాంటి లక్షణాలు చూపించవు. అప్పుడు వాటిని ముందుగానే గుర్తించలేం. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటే సమస్యలు తొందరగా తెలిసిపోతాయి, సకాలంలో చికిత్స తీసుకోవచ్చు.

జీవనశైలిపై జాగ్రత్తలు:
పరీక్షలతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా చాలా ముఖ్యం.
పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి.
రోజూ వాకింగ్ లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి.
యోగా చేయడం మంచిది.
తగినంత నిద్ర అవసరం
ఒత్తిడిని తగ్గించుకోవాలి.



40 ఏళ్ల తర్వాత ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలి. చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. క్రమం తప్పని చెకప్‌లు, మంచి జీవనశైలి ఉంటే ఆరోగ్యంగా, చురుకుగా ఉండొచ్చు.

# కాళ్లు, చేతులు తిమ్మిర్లు..ఈ చిట్కాలతో సులువుగా తగ్గించుకోవచ్చు!

ఇంటర్నెట్ డెస్క్: నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది ఎదుర్కొంటున్న సాధారణ ఆరోగ్య సమస్యల్లో 'తిమ్మిర్లు' ఒకటి. ఒక్కోసారి కాసేపు కూర్చొని లేచినా లేదా రాత్రి నిద్రలోనైనా హఠాత్తుగా కాళ్లు, చేతులు మొద్దుబారిపోయినట్లు అనిపిస్తుంటాయి. ఇలా తిమ్మిర్లు రావడమనేది సాధారణంగా రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల లేదా నరాలు ఒత్తిడికి గురైనప్పుడు జరుగుతుంది. దీనికి గల కారణాలు కొన్ని నివారణ మార్గాలను గురించి తెలుసుకుందాం..

**తిమ్మిర్లు రావడానికి ప్రధాన కారణాలు:**

**నరాలపై ఒత్తిడి:**
ఒకే స్థితిలో ఎక్కువ సేపు కూర్చోవడం లేదా పడుకోవడం వల్ల నరాలపై ఒత్తిడి పడి మెదడుకు చేరే సంకేతాలు తాత్కాలికంగా ఆగిపోతాయి. దీనివల్ల ఆ భాగం మొద్దుబారుతుంది.

**పోషకాహార లోపం:**
శరీరంలోని నరాలు ఆరోగ్యంగా పనిచేయడానికి విటమిన్ బీ12, బీ6, మెగ్నీషియం ఎంతో అవసరం. వీటి లోపం ఏర్పడినప్పుడు నరాలు బలహీనపడి తిమ్మిర్లు వస్తుంటాయి.

**మధుమేహం:**
రక్తంలో చక్కెర స్థాయిలు దీర్ఘకాలం పాటు అదుపులో లేకపోతే, అది నరాల వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీనిని 'డయాబెటిక్ న్యూరోపతి' అంటారు.

**రక్త ప్రసరణ సమస్యలు:**
శరీరంలోని చివరి భాగాలకు(చేతి వేళ్లు, కాలి వేళ్లు) రక్త సరఫరా సరిగ్గా జరగనప్పుడు కూడా తిమ్మిర్లు రావచ్చు.

**వెన్నెముక సమస్యలు:**
మెడ లేదా నడుము భాగంలో వెన్నుపూసల మధ్య నరాలు నొక్కుకుపోయినప్పుడు, ఆ నరం ప్రవహించే చెయ్యి లేదా కాలికి అంతా తిమ్మిర్లు పడుతుంటాయి.

నివారణకు చిట్కాలు:

**వ్యాయామం:**
రోజూ కనీసం 30 నిమిషాల నడక లేదా యోగా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా స్ట్రెచింగ్ వ్యాయామాలు తిమ్మిర్లను తగ్గిస్తాయి.





పోషకాహారం:
రాగిజావలో కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలు, నరాలకు శక్తినిస్తాయి. అరటిపండు(పొటాషియం కోసం), ఖర్జూరం, ఆకుకూరలు తీసుకోవాలి.


**నీరు ఎక్కువగా తాగడం:**
రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. ఇది కండరాలు, నరాలు సాఫీగా పనిచేయడానికి సహాయపడుతుంది.

గోరువెచ్చని నూనె మర్దన:
తిమ్మిర్లు వచ్చేచోట కొబ్బరి నూనె లేదా ఆవనూనెతో సున్నితంగా మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది.

**సరైన భంగిమ:**
కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు నరాలపై ఒత్తిడి పడకుండా చూసుకోవాలి. ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోకుండా మధ్య మధ్యలో చిన్న విరామం తీసుకుని అటు ఇటూ నడవాలి.

## రోజుకు కేవలం 5 నిమిషాలపాటు

# వ్యాయామం చేసినా అద్భుత ఫలితాలు.. కానీ ఇలా చేయాలి..



వారంలో ఐదు రోజులపాటు క్రమంగా వ్యాయామం చేయాలని ఉత్సాహంగా ప్రారంభించి, కొద్ది రోజుల్లోనే ఆ ఉత్సాహం తగ్గిపోవడం చాలా మందికి ఎదురయ్యే సాధారణ సమస్య. దీంతో స్థిరమైన వ్యాయామ అలవాటు కొనసాగించడం కష్టమవుతుంది. అయితే వ్యాయామం విషయంలో ఏదైనా చేయడం, ఏమీ చేయకపోవడం కంటే మంచిదే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పలు అధ్యయనాల ప్రకారం రోజుకు కేవలం ఐదు నిమిషాల వ్యాయామం చేసినా కూడా గణనీయమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. తాజాగా జర్నల్ ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, వారానికి రెండు సార్లు ప్రధాన కండర సమూహాలపై వ్యాయామం చేస్తే శక్తి, కండరాల పరిమాణం, మొత్తం శారీరక పనితీరులో స్పష్టమైన మెరుగుదల కనిపిస్తుందని వెల్లడైంది.

రెసిస్టెన్స్ ట్రైనింగ్..

30వేల మందికి పైగా డేటాను విశ్లేషించిన తర్వాత నిపుణులు క్లిష్టమైన జిమ్ రొటీన్లకు బదులుగా సులభమైన, అందరికీ అనువైన విధానాన్ని ప్రాముఖ్యంగా సూచించారు. ఫిట్‌నెస్ విషయంలో క్లిష్టత కంటే నిరంతరతే ముఖ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ అధ్యయనం ప్రకారం కూర్చునే జీవనశైలిని విడిచిపెట్టి ఏదైనా ఒక రకమైన రెసిస్టెన్స్ ట్రైనింగ్ ప్రారంభించడం దీర్ఘకాల ఆరోగ్యానికి అత్యంత ప్రభావవంతమైన మార్గమని చెప్పారు. సాధారణ వ్యాయామాలే కండర బలం, సమతుల్యత, నడక వేగం, మొత్తం ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తాయని వెల్లడైంది. అధ్యయనం ప్రధానంగా 5 ముఖ్య అంశాలను సూచించింది. మొదటిగా, వారానికి రెండు రోజుల వ్యాయామమే సరిపోతుంది. ప్రధాన కండరాలన్నింటినీ టార్గెట్ చేసేలా వారానికి రెండు సార్లు వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. జిమ్ తప్పనిసరి కాదని కూడా పరిశోధన చెబుతోంది. భారీ బరువులు లేదా ఖరీదైన యంత్రాలు అవసరం లేదు. రెసిస్టెన్స్ బ్యాండ్లు, బాడీవెయిట్ వ్యాయామాలు, ఇంట్లో చేసే సాధారణ రొటీన్లు కూడా సమానంగా ప్రయోజనకరంగా ఉంటాయి.

నిరంతరంగా సాగాలి..


ఇక తదుపరి అంశం, తీవ్రత కంటే నిరంతరత ముఖ్యం. క్లిష్టమైన ప్లాన్ లేదా ప్రత్యేకమైన టెక్నిక్స్ అవసరం లేకుండా, క్రమంగా వ్యాయామం కొనసాగిస్తే సరిపోతుందని నిపుణులు పేర్కొన్నారు. వ్యక్తిగత లక్ష్యాలకు అనుగుణంగా వ్యాయామాన్ని మార్చుకోవచ్చని కూడా సూచించారు. శక్తి పెంచుకోవాలంటే ఎక్కువ బరువులు తక్కువ రిపిటేషన్లతో ఎత్తాలి. కండరాల పెరుగుదల కోసం వారానికి ప్రతి కండర సమూహానికి సుమారు 10 సెట్లు చేయడం మంచిది. పవర్ పెంచుకోవాలంటే వ్యాయామం సమయంలో బరువును వేగంగా మోసే ప్రయత్నం చేయాలి.

అతిగా వ్యాయామం వద్దు..

అదేవిధంగా అతిగా వ్యాయామం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. కండరాలు పూర్తిగా అలసిపోయే వరకు ట్రైనింగ్ చేయాల్సిన అవసరం లేదని, ఇది ముఖ్యంగా ప్రారంభదశలో ఉన్నవారికి, వయోవృద్ధులకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్లు చూపించే క్లిష్టమైన ప్రోగ్రామ్స్ వల్ల గందరగోళానికి గురైన వారికి ఈ మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఇంట్లో 20 నిమిషాల బాడీవెయిట్ వ్యాయామం చేయడం లేదా రెసిస్టెన్స్ బ్యాండ్లతో చిన్న సెషన్ అయినా వారానికి రెండు సార్లు కండరాలకు పని ఇవ్వడం ముఖ్యం. సరళమైన, నిలకడైన వ్యాయామ పద్ధతే దీర్ఘకాల ఆరోగ్యానికి కీలకమని నిపుణులు చెబుతున్నారు. నిరంతరతే విజయానికి మూలమని వారు సూచిస్తున్నారు.

# వేసవిలో నోటి సమస్యలు వచ్చేందుకు కారణాలు ఇవే.. ఏం చేయాలంటే..





రుతువుల మార్పులు సాధారణంగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. అదే విధంగా నోటి ఆరోగ్యంపైనా ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడం, శరీరంలో నీటి లోపం (డీహైడ్రేషన్) పెరగడం వల్ల నోటి పరిస్థితిలో గణనీయమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే డీహైడ్రేషన్ ప్రభావం అలసట లేదా హీట్ సమస్యలకే పరిమితం కాకుండా, నోటి ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుందనే విషయం చాలా మంది గుర్తించరు. వేసవిలో డీహైడ్రేషన్ కారణంగా మొదటగా ప్రభావితమయ్యేది లాలాజల ఉత్పత్తి. లాలాజలం నోటి ఆరోగ్యానికి కీలకమైనది. ఇది ఆహార అవశేషాలను తొలగించడంలో, బ్యాక్టీరియా ఉత్పత్తి చేసే ఆమ్లాలను నిరోధించడంలో, దంతాలపై ఎనామెల్‌ను రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కానీ శరీరంలో నీరు తక్కువగా ఉన్నప్పుడు లాలాజల ఉత్పత్తి తగ్గిపోతుంది. దీనివల్ల డ్రై మౌత్ అనే పరిస్థితి ఏర్పడి, బ్యాక్టీరియా పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఫలితంగా దంతాల క్యావిటీస్, నోటి దుర్వాసన, చిగుళ్ల వాపు వంటి సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది.

కారణాలు ఇవే..

డ్రై మౌత్ వల్ల నోటిలో కాలుతున్నట్టుగా అనిపించడం, మింగడంలో ఇబ్బంది, రుచిలో మార్పులు వంటి అసౌకర్యాలు కలుగుతాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలంలో మరింత తీవ్రమైన దంత సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. లాలాజలం సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది కాబట్టి, అది తగ్గిపోతే దంతాలు, చిగుళ్లు మరింత సులభంగా దెబ్బతింటాయి. వేసవిలో చల్లని పానీయాల వినియోగం పెరగడం కూడా మరో ప్రధాన కారణం. సాఫ్ట్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ జ్యూసులు, స్పోర్ట్స్ డ్రింక్స్ వంటి పానీయాలు తాత్కాలిక ఉపశమనం ఇచ్చినా, వాటిలో అధిక చక్కెర, ఆమ్లాలు ఉంటాయి. ఇవి దంతాల ఎనామెల్‌ను బలహీనపరచి, దంతాల క్యావిటీస్ అవకాశాన్ని పెంచుతాయి. సిట్రస్ పానీయాలు ఆరోగ్యకరమని భావించినా, వాటిలోని ఆమ్లత్వం కూడా దంతాలకు హానికరంగా మారే అవకాశాలు ఉంటాయి. వేసవిలో ఎక్కువ సమయం బయట గడపడం, వ్యాయామం చేయడం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదం మరింత పెరుగుతుంది. తగినంత నీరు తీసుకోకపోతే నోరు ఎక్కువసేపు పొడిగా ఉండి, హానికర బ్యాక్టీరియా చురుకుగా మారతాయి. దీని వల్ల నోటి దుర్వాసన కూడా ఎక్కువగా కనిపిస్తుంది. ఇది వ్యక్తిగత ఆత్మవిశ్వాసం, సామాజిక సంబంధాలపై కూడా ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయి.

జాగ్రత్తలు అవసరం..

పిల్లలు, వృద్ధులు, అలాగే కొన్ని రకాల మందులను వాడుతున్న వారు (లాలాజల ఉత్పత్తిని తగ్గించే మందులు) ఈ సమస్యలకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల వీరు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే మంచి విషయం ఏమిటంటే, ఈ సమస్యలను సులభమైన అలవాట్లతో నియంత్రించవచ్చు. రోజంతా తగినంత నీరు తాగడం ద్వారా లాలాజల ఉత్పత్తిని మెరుగుపరచవచ్చు. అధిక చక్కెర, ఆమ్ల పానీయాలను తగ్గించడం, రోజువారీ నోటి పరిశుభ్రతను పాటించడం, అధిక కెఫీన్‌ను నివారించడం వంటి చర్యలు నోటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. అవసరమైతే షుగర్-ఫ్రీ చ్యూయింగ్ గమ్ వాడటం ద్వారా తాత్కాలికంగా లాలాజల ఉత్పత్తిని పెంచవచ్చు. వేసవి వేడి, డీహైడ్రేషన్ నోటి ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా లాలాజల ఉత్పత్తి తగ్గడం, బ్యాక్టీరియా పెరుగుదల వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకుని, నీటి తీసుకోవడం, మంచి అలవాట్లను పాటించడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.